ప్రజాశక్తి

మంగళవారం 26 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

28న డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన

ఉమ్మడి జిల్లాలో 1143 పోస్టులు - గుంటూరు ఏసీ కాలేజిలో పరిశీలనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి కీలకమైన సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ఈనెల 28న చేపట్టనున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన అభ్యర్థులు అందరికీ గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రి పక్కన ఉన్న ఆంధ్రా క్రైస్తవ కళాశాలలో వెరిఫికేషన్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం 9 గంటల నుండి వెరిఫికేషన్ ప్రారంభం అవుతుంది. సర్టిఫికెట్ల పరిశీలనకు 28 కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి కమిటీలో ఎంఇఒ, ప్రధానోపాధ్యాయుడు, డిప్యూటీ తహశీల్దార్‌తోపాటు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారు. వీరికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ఈ కమిటీలు ఒక రోజులో 50 మంది అభ్యర్థుల సర్టికెట్లను పరిశీలిస్తారు. ఒక అభ్యర్థి ఎన్ని పోస్టులకు అర్హత సాధించినా అయా పోస్టులు అన్నింటికీ ఒకే చోట పరిశీలన చేస్తారు. ప్రతి పోస్టుకూ వేర్వేరుగా వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సిన అవసరం ఉండదు. దీంతో సమయం ఆదాయం అవుతుంది. జిల్లాలో జోనల్ స్థాయి, జిల్లాస్థాయిలోని పిజిటి, టిజిటి, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటిలలోని అన్ని సబ్జెక్టులు, అన్ని మేనేజ్‌మెంట్లలో కలిపి 1143 పోస్టులను భర్తీ చేస్తున్నారు. సర్టిఫికెట్ల పరిశీలనకు మెరిట్ లిస్టు, రిజర్వేషన్ ఆధారంగా ఒక పోస్టుకు ఒక అభ్యర్థిని మాత్రమే పిలుస్తున్నారు. పిలిచిన వారు ఎవరైనా హాజరు కాకపోతే మెరిట్ జాబితాలో తర్వాత స్థానంలో ఉన్నవారిని పిలుస్తారు. వెబ్‌సైట్‌లో కాల్‌లెటర్లు వచ్చిన అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకొని రావాల్సి

2లో

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

సి.వి.రేణుక, డిఇఒ, గుంటూరు

సర్టిఫికెట్ల పరిశీలనకు అన్ని రకాల ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నాము. పరిశీలించిన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే విధంగా తగిన నెట్ సదుపాయం కల్పిస్తున్నాము. అభ్యర్థులు సకాలంలో నిర్దేశించిన సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ సెంటర్‌కు చేరుకోవాలి. నిర్దేశించిన నిబంధనల ప్రకారం, పారదర్శంగా పరిశీలన చేపట్టడానికి చర్యలు తీసుకున్నాము.

పరిశీలనకు తీసుకురావాల్సిన సర్టిఫికెట్లు...

- సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు
- ఇటీవల జారీ చేసిన కులధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)
- అంగవైకల్యం ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)
- కాల్ లెటర్‌లో సూచించిన ఇతర సర్టిఫికెట్లు
- గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు
- 5 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు

బార్ల లైసెన్సులకు కొరవడిన స్పందన

భారీగా పెట్టుబడులపై వెనుకంజ

దరఖాస్తు ఫీజు రూ.5.10 లక్షలు

ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తులు తప్పని సరి

నేటితో ముగియనున్న గడువు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మద్యం విక్రయాలకు బార్ల లైసెన్సుల మంజూరుకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించగా వ్యాపారుల నుంచి స్పందన కరువైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా గత వారం రోజుల్లో కేవలం 10 బార్లకు మాత్రమే నామమాత్రంగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులకు రూ.5లక్షలు ఫీజులు నిర్ధారిస్తూ ప్రభుత్వం బార్ పాలసీ రూపొందించింది. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తుల చొప్పున మొత్తం 159 బార్లకు 636 దరఖాస్తులకు గాను సోమవారం సాయంత్రం వరకు కేవలం 22 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గుంటూరు జిల్లాలో 110, పల్నాడు జిల్లాలో 49 బార్లకు అనుమతించారు. వీటిల్లో 10 శాతం గీత కులాలకు కేటాయిస్తారు. మూడేళ్ల పాటు కొనసాగే లైసెన్సులకు కూడా ఫీజులు భారీగా పెంచారు. దీంతో వ్యాపారులు ఈ ఏడాది వెనుకంజ వేస్తున్నారు. 50,000 లోపు జనాభాకు రూ. 35 లక్షలు, 50 వేల నుంచి 5లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షలు దాటిన నగరాల్లో రూ.75 లక్షలు లైసెన్సు ఫీజుగా చెల్లించాలి. ప్రతి ఏటా 10 శాతం అదనపు ఫీజుతో లైసెన్సులను రెన్యూవల్ చేయించుకోవాలి. గుంటూరు జిల్లాలో 110, పల్నాడు జిల్లాలో 49 బార్లకు అనుమతించారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో 10 కిలో మీటర్ల విస్తీర్ణంలో 73 బార్లను కేటాయించారు. ఒక్కోబార్‌కు ఏడాదికి రూ.75 లక్షల ఫీజు చెల్లించాలి. అలాగే జిల్లాలోని మిగతా పట్టణాల్లో రూ.55 లక్షలు చొప్పున ఫీజు నిర్ధారించారు. కేవలం దాచేపల్లి, గురజాలలో మాత్రమే రూ.35 లక్షల ఫీజు నిర్ణయించారు. దరఖాస్తులకు మంగళవారం తుది గడువు. అయితే గత సోమవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రస్తుత సోమవారం సాయంత్రానికి గుంటూరు జిల్లా నుంచి నాలుగు బార్లకు 12 దరఖాస్తులు రాగా పల్నాడు జిల్లాలో 6 బార్లకు 10 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తులు రావాలని నిబంధన పెట్టారు. దీంతో ఒక వ్యాపారి బార్ లైసెన్సును దక్కించుకోవాలంటే నాలుగు దరఖాస్తులు అతనే దాఖలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. రూ.5 లక్షలు లైసెన్సు ఫీజుతో పాటు రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తులకు రూ.20,40,000 చెల్లించాల్సి ఉంది. అలాగే లైసెన్సు ఫీజులు భారీగా ఉండటం కూడా వ్యాపారులు వెనుకంజ వేయడానికి మరో కారణంగా నిలుస్తుంది. అంతేగాకుండా రెండు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలకు పర్మిట్ రూం ఏర్పాటుకు అనుమతించారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు బార్లకు వచ్చే అవకాశం లేదు. ధనిక

2లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో కలెక్టరేట్ ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

కౌలు రైతుకు నిబంధనలు తొలగించాలి

ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు మంజూరు చేయాలి - భూ యజమాని సంతకం ఎత్తివేయాలి

పల్నాడు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలో నాయకుల డిమాండ్ - జిల్లా కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో 65 నుండి 70 శాతం వరకు కౌలు రైతులే పంటలు సాగు చేస్తున్నారని అటువంటి కౌలు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఏపి కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వై రాధాకృష్ణ విమర్శించారు.ఈ మేరకు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం భూ యజమాని సంతకం తప్పనిసరి చేసిన నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులు నష్ట పోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు భూ యజమాని సంతకం తప్పనిసరి అన్న నిబంధన తొలగించాలన్నారు. పల్నాడు జిల్లాలో కౌలు రైతులకు రూ 750 కోట్లను మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. బ్యాంకులు రుణ మేళాలు ఏర్పాటు చేసి కౌలు రైతులకు రుణా లు ఇవ్వాలని ఎటువంటి షరతులు లేకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, రిజర్వ్ బ్యాంకు నిబంధ నలు ప్రకారం రూ 1.60 లక్షలు మంజూరు చేయాలన్నారు. ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు

-2లో

పురుగు మందుల గోడౌన్లలో తనిఖీలు

- రూ.3.68 కోట్లకుపైగా విలువైన సరుకు అమ్మకాల నిలుపుదల

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరులో పురుగుమందుల కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్ షాపులను, గోడౌన్ లను, డీలర్ షాపులను వ్యవసాయాధికారులు రెండు బృందాలుగా తనిఖీ చేశారు. ఏటుకూరు రోడ్డులోని శబరి క్రాప్‌కేర్ సైన్స్ ప్రైవేటు లిమిటెడ్ గోడౌన్‌లో అగ్రిమెంట్ రెన్యువల్ చేయక పోవటం, రికార్డులు సరిగా నిర్వహించ కపోవటంతో రూ.1.45కోట్లకుపైగా విలువైన 28,744 లీటర్ల పురుగు మందులను అమ్మకాలు నిలుపుదల చేశారు. అలాగే ఆటో నగర్‌లోని ధర్మాజ్ క్రాప్‌గార్డ్ లిమిటెడ్ రూ.1.10 కోట్లకుపైగా విలువ కలిగిన 21,422 లీటర్ల పురుగు మందుల్ని, సుమి టోమి కెమికల్స్ ఇండియా లిమిటెడ్ వారి రూ.91.88 లక్షల విలువ కలిగిన 36,901 లీటర్ల పురుగు మందులు, యునైటెడ్ పెస్టిసైడ్స్ రాయి యపూర్ లిమిటెడ్ వారి రూ.19.92 లక్షల కుపైగా విలువైన 4095 లీటర్ల పురుగు మందులు, హిందూస్థాన్ ఆగ్రో ఇన్సెక్టిసైడ్స్ వారి రూ.47 వేలకుపైగా విలువ కలిగిన 88 కెజిల పురుగు మందుల అమ్మకాలు నిలిపి వేశారు. ఐదు కంపెనీలకు చెందిన రూ.3,68, 62,987ల విలువైన 91,250 లీటర్ల పురుగు మందుల అమ్మకాలు నిలిపివేశారు. తనిఖీలలో గుంటూరు డిఎఒ ఎ.నాగేశ్వరరావు, డిడిఎ జి.లక్ష్మణరావు, ఎడిఎ కళ్యాణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లలోపు

ఉచిత విద్యుత్ అమలు చేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని రాయపూడి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఒ వై అజయ్ కుమార్‌కు అర్జీ అందజేశారు. అనంతరం నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలకు రూ11,500లు మినీ వర్కర్లు, హెల్పర్లకు రూ 7వేలు జీతం చెల్లిస్తున్నారని, ఆశా వర్కర్లకు రూ రూ.10 వేలు జీతం ఇస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారం రూ 12 వేల వరకు ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీలు ఉచిత విద్యుత్తు పథకానికి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిం దని అన్నారు. ఎస్సీ, ఎస్టీలుగా ఉన్న అంగన్వా డీలు, ఆశ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో

-2లో

వినతి పత్రం ఇస్తున్న వై నేతాజీ, ఎం రవి తదితరులు

భూగర్భ జలవనరులు పెంచేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో భూగర్భ జలవనరులను పెంపోదించేందుకు జలవనరులు, గ్రామీణ నీటిపారుదల, పబ్లిక్ హల్త్ ఇంజినీరింగ్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ఇతర శాఖల అధికారులు కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు.సోమవారం కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఎ.బార్గవతేజతో కలిసి భూగర్భ జలవనరుల పరిరక్షణ, ఈపీటీఎస్, స్వామిత్వా, ప్రధానమంత్రి అవాస్ యోజన తదితర కార్యక్రమాలపై జిల్లా, మున్సిపల్ కమిషనర్లు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలవనరులు పరిరక్షణకు చెరువులు నింపుకోవటం, రెయిన్ హార్వేస్ట్ స్టక్చర్లు ఏర్పాటు, మొక్కలు పెంపకం తదితర కార్యక్రమాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులను ఈపీటీఎస్ పోర్టల్లో అప్లోడ్ చేసే ప్రక్రియను అన్ని శాఖల అధికారులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని కార్యాలయాల్లో ప్రతిరోజు కనీసం 300 ఫైల్స్ అప్‌లోడ్ చేయాలన్నారు. స్వామిత్వ పథకం ద్వారా నివాస ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను వేగవంతం అయ్యేలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో మంజూరు చేసిన ఇళ్ళు నిర్మాణాలను పూర్తి అయ్యేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేలు, కమిషనర్‌తో సమావేశమైన మేయర్

టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధికారుల్ని ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి మేయర్ ఛాంబర్ నందు టిడ్కో గృహ సముదాయాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంతగృహాలు లేని పేదల సొంతింటి కల నెరవేర్చటానికి టిడ్కో గృహాలు నిర్మించిందన్నారు. ఆయా గృహాలలో నగరపాలకసంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు, ప్రత్తిపాడు నియోజకవర్గాల ప్రజలు నివానముంటున్నారని, కావున గృహసముదాయాలలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటు ఉండకూడదన్నారు. అంతేకాక కొందరు గహాలకు సంబంధించి తాళాలు తీసుకొని కూడా గృహాలలోకి రావట్లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, అటువంటి గృహాలను గుర్తించి, సదరుగృహాలను జిఎంసి స్వాధీనం చేసుకోవాలన్నారు. పారిశుధ్యం, మౌలిక వసతుల పై పిర్యాదులు అందుతున్నాయని, ఆయా విభాగాల అధికారులు సంయుక్త పరిశీలనచేసి, తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వరశాస్త్రి, ఇంచార్జ్ పి.ఓ రామారావు, టిడ్కో ఏ.ఈ లు వేణు, సుహాన్ పాల్గొన్నారు.

అధికార భాషా సంఘానికి పేరు సరిలేదు

ప్రజాశక్తి - తెనాలి

అధికార భాషా సంఘానికి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మండలి వెంకట కృష్ణారావు పేరు పెట్టడం సరైన నిర్ణయం కాదని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమ శర్మ విమర్శించారు. స్థానిక కొత్తపేటలోని కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి పాటుపడిన గిడుగు శ్రీరామ్మూర్తి పంతులు పేరుగాని, తొలి తెలుగు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ పేరుగాని పెట్టడం సముచితమన్నారు. వారిరువురూ వాడుక భాష పితామహులని, లిపి లేని సవర భాషకి లిపి కల్పించిన మహోన్నతులని చెప్పారు. వారిరువురిలో ఎవరి పేరు పెట్టినా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఖ్యాతికి పరాకాష్టగా ఉంటుందని, ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని కోరారు.

28న డిఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీ, సమయం ప్రకారం వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. హాజరు కాని అభ్యర్థుల అభ్యర్థిత్వం రద్దు అవుతుందని, మెరిట్ జాబితాలో తర్వాతి అభ్యర్థిని వెరిఫికేషన్‌కు పిలుస్తామని పరీక్ష కన్వీనర్ తెలియజేశారు. వెరిఫికేషన్‌కు హాజరు కావటానికి ముందు సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో వ్యక్తిగత మెగా డిఎస్సీ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. హారిజాంటల్ రిజర్వేషన్‌తోపాటు, వర్టికల్ రిజర్వేషన్ ఆధారంగా పోస్టులు కేటాయిస్తారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో ఈ విధానానికి ప్రాధాన్యత మరింత పెరిగింది.

బార్ల లైసెన్సులకు కొరవడిన స్పందన

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలు వారి ప్రైవేటు అతిథి గృహాలు, సొంత అడ్డాలకు పరిమితం అవుతున్నారు. దీంతో బార్లకు గత కొన్నేళ్లుగా వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదు. మరో వైపు ఒకే రకమైన మద్యం దుకాణాల్లో ఒక ధరకు, బార్లలో మరో ధరకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అధిక ధరలకు విక్రయిస్తే పేద, మధ్య తరగతివారు బార్లకు రావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. బార్లకు సమయం పొడిగించామని, దుకాణాలకు సమయం తక్కువ అని అధికారులు చెబుతున్నారు. బార్ల సమయం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఉంటుందన్నారు. అయినా వ్యాపారులు లైసెన్సులు పొందేందుకు సుముఖంగా లేరు. ఇదిలా ఉండగా నిబంధనలు కఠిన తరం చేయడం ద్వారా టిడిపి కూటమి నాయకులే బార్లకు దక్కించుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. టిడిపి, జనసేన నాయకులు ఇప్పటికే సిండికేట్‌గా మారి చివరి రోజున దరఖాస్తుల దాఖలకు ప్రయత్నిస్తున్నట్టు ఆరోపణలు విన్పిస్తున్నాయి.

కౌలు రైతుకు నిబంధనలు తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేయాలని, అన్నదాత సఖీభవ పథకం వర్తింపజేసి రూ 20 వేలు ఒక్క విడతలో ఇవ్వాలన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు మాట్లాడుతూ కౌలు రైతులు కౌలు రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయంలో కనీసం దరఖాస్తు పత్రాలు కూడా అందుబాటులో లేవన్నారు. గుర్తించిన కౌలు రైతులకు తక్షణమే గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని పెంచి ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలి అన్నారు. ఇప్పటికి 20 వేల కార్డులే మంజూరు చేశారని ఈ ప్రక్రియ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలకు బీమా సదుపాయం కల్పించాలని ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, బ్యాంక్ అధికారులు రైతు, కౌలు రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి రైతాంగ సంక్షేమం కోసం ఆయా సంఘాలు చేసే సూచనలు పరిగణలోకి తీసుకోవాలని కౌలు రైతులకు చట్టప్రకారం రావాల్సిన హక్కులను రాయితీలను కల్పించాలని లేనిపక్షంలో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కోశాధికారి డి.శివ కుమారి, కౌలు రైతు సంఘం నాయకులు కోండ్రు ఆంజనేయులు, అమరలింగేశ్వరరావు , జి.పిచ్చారావు , టి. హనుమంతరావు, పి.మహేష్, ఖాసింవలి అధిక సంఖ్యలో కౌలు రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లలోపు

ఉచిత విద్యుత్ అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

200 యూనిట్లు లోపు విద్యుత్ ఉపయోగించుకుంటున్నప్పటికీ, ఉచిత విద్యుత్ ఇవ్వకుండా బిల్లులు కట్టమని నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. ఇతర ఎస్సీ, ఎస్టీ ల్లాగానే అల్పాదాయంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు , ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనేక విషయాల్లో డిజిటల్ టెక్నాలజీ వినియోగించి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నామని ప్రకటించుకుంటున్న నేపథ్యంలో అల్పాదాయ వర్గాలైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని సరి చేసేందుకు ఏళ్ళ తరబడి ఎందుకు కాలయాపన చేస్తున్నారని నేతాజీ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ఈ విషయంలో స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని నేతాజీ హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ,సిపిఎం నాయకులు పేరం బాబురావు,కుంభ ఆంజనేయులు,షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంతో భరోసా : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం 'ప్రజా ఫిర్యాదులు – పరిష్కార వేదిక' ద్వారా ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.ఎస్‌పి సంబంధిత అధికారులతో ఫోన్‌లో సంప్రదించి వెంటనే వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను బలంగా హెచ్చరించారు. ప్రజలు ఎటువంటి భయాందోళన లేకుండా తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల నుండి అందిన రాతపూర్వక ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు ప్రేరేపించి, చట్టపరంగా విచారణ జరిపి తగిన పరిష్కారం అందించాలన్నారు. పిజిఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదనపు ఎస్‌పిలు రమణమూర్తి, హనుమంతు, డిఎస్‌పిలు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.3.40 కోట్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సోమవారం 35వ డివిజన్‌లో సుమారు రూ.3.40 కోట్ల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ 35వ డివిజన్‌లో రఘురామ్ హాస్పిటల్ నుండి కృష్ణనగర్ 2వ లైన్ వరకు, కృష్ణనగర్ 2వ లైన్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు, కుందుల రోడ్ నుండి పిఎఫ్ ఆఫీస్ రోడ్ వరకు, పిఎఫ్ ఆఫీస్ రోడ్ నుండి కృష్ణనగర్ మెయిన్ రోడ్ వరకు, కృష్ణనగర్ 5వ లైన్‌లో చర్చి నుండి యూనియన్ బ్యాంక్ వరకు, యూనియన్ బ్యాంక్ నుండి మెయిన్ రోడ్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. టిజెపిఎస్ కాలేజ్ రోడ్ పక్కన క్రిస్టినా నగర్ వద్ద సిసి డ్రెయిన్ నిర్మాణం, పేవర్ బ్లాక్ పనులకు చేపట్టినట్టు తెలిపారు. పనుల నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్,జనసేన అధ్యక్షుడు బాబు, పాకాలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమం

ప్రజాశక్తి- తాడేపలి

బషీరాబాద్‌లో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమం కొనసాగించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి తాడేపల్లి మేక అమరారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్ గిరిజ అధ్యక్షత వహించారు. నేతాజీ తన ప్రసంగం కొనసాగిస్తూ విద్యుత్ సంస్కరణలు అమలు ప్రారంభమైన కొత్తలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చటానికి ప్రయత్నించిన ఆనాటి టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు చెప్పి కొట్టారని గుర్తు చేశారు. అన్నాడు జరిగిన పోరాటంతో ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు పాలక పార్టీలు ఏమి కూడా 15 సంవత్సరాల పాటు విద్యుత్ చార్జీలు పెంచడానికి సాహసించలేదని తెలిపారు. విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ఆ పోరాటంలో అమరులయ్యారని తెలిపారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆ పోరాట స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేసిన వాళ్లకు పార్టీలు తాజాగా కూటమి ప్రభుత్వం మరో నాలుగు సంవత్సరాలు పాటు ట్రూ ఆఫ్ చార్జిల్ పెంచుకునే విధంగా విద్యుత్ సంస్థలకు అధికారం ఇవ్వటం, అవి వెంటనే అమల్లోకి రావడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానాలు మార్చుకోకపోతే గత పాలకులకు పట్టిన గతే మీకు పడుతుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రత్యేక క్రైస్తవ అత్యాచార నిరోధక చట్టం రూపొందించాలి

ప్రజాశ క్తి- తాడేపల్లి

పాస్టర్‌లు, చర్చిలు, క్రైస్తవుల రక్షణకై ఎస్సీ, ఎస్టీ చట్టం మాదిరిగానే ప్రత్యేక క్రైస్తవ అత్యాచార నిరోధక చట్టం రూపొందించాలని ప్రముఖ సామాజికవేత్త క్రైస్తవ నాయకులు డాక్టర్ గొళ్ళమూడి రాజా సుందర బాబు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర క్రైస్తవ ఐక్య కార్యాచరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజా సుందర బాబు మాట్లాడుతూ ప్రధానంగా ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి అత్యాచారాలు నిర్వహించిన చట్టం ఉన్నదో, అటువంటి చట్టాన్ని క్రైస్తవుల చర్చిల పాస్టర్ల రక్షణ కోసం వారిపై జరిగే అత్యాచారాల నిరోధక చట్టాన్ని రూపొందించాలని కోరారు. క్రైస్తవ మిషనరీలు ఏర్పాటు చేసినా క్రైస్తవ సమాధి తోట్లన్నీ నేడు ఎక్కడ చూసినా సమాధులతో నిండిపోయిన సందర్భంలో క్రైస్తవ సమాధి తోటలకు స్థలాలు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. పాస్టర్లకు గౌరవ వేతనం పెంచాలని, అల్పాదాయం కలిగిన చర్చిల పాస్టర్లకు క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చే రుణ పథకాలు వారికి కూడా వర్తింపజేసి వారిని ఆదుకోవాలనివిజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి అన్నవర్లపూడి శేఖర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రైస్తవ ఐక్య కార్యాచరణ పోరాట కమిటీ నాయకులు ఇల్లా డేవిడ్‌రాజు, పి.సుబ్బారావు ఏ ఈ ఎల్ సి బిషప్ రెవరెండ్ డాక్టర్ పర్రే వర బాబు, వి.శ్యాంబాబు, ఎస్.సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

కర్మకాండల సత్రాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో సీతానగరంలోని పుష్కర ఘాట్ వద్ద నిర్మించిన కర్మకాండల సంత్రంను కూటమి నాయకులు సోమవారం ప్రారంభించారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు మంత్రి నారా లోకేష్ సుమారు రూ. 8 లక్షలతో కర్మకాండల సత్రం నిర్మించారు. సత్రంలో తగిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ కర్మకాండల సత్రం నిర్మాణంతో నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గత వైసీపీ పాలనలో అంత అరాచకం, దౌర్జన్యాలు జరిగాయని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు వల్లూరు శివరామకృష్ణ, తాడేపల్లి పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి ధారదాసు, మేకా పుల్లారెడ్డి, నాయకులు ఇట్టా పేంచలయ్య, అద్దంకి మురళి, దానిబోయిన సుందరరావు యాదవ్, దొంతి రెడ్డి సాంబిరెడ్డి, షేక్ నాగులు మీరా, ఇట్టా భాస్కర్, తాడిబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

సివిల్ జడ్జి ప్రవళిక

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 13వ తేదీ రెండవ శనివారం న్యాయ సేవాధికార సంస్థ, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, సివిల్ జడ్జి (జూని యర్ డివిజన్) టి ప్రవళిక సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జాతీయ లోక్అదాలత్లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు (ముందస్తు వాజ్యములను) తదితర కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని వివరిం చారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ (దిశ) పర్యవేక్షణలో సోమవారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కేంద్రం సెయింట్ జేవియర్ కళాశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ విద్యార్థులకు ఇంటెన్సిఫైడ్ ఐసి క్యాంపెయిన్ 2025 ద్వారా ఎయిడ్స్పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జోనల్ సూపర్వైజర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ యువకులకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండా లన్నా రు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను ప్రేమతో ఆదరించా లని వారిపై చిన్నచూపు వివక్షత చూపరాదన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి ఎన్ని విధాలుగా వస్తుంది రాకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు గురిం చి, యాంటిరిట్రో వైరల్ తెరఫీ మందులు గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెం ట్ కె మేరీ, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జీవన్ మణి బాబు, సుదర్శన్ సిబ్బంది కస్టర్ లింక్ వర్కర్ కె.కోటే స్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-ఈపూరు: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలం లోని వనికుంట గ్రామ సమీపంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనికుంట గ్రామానికి చెందిన యు.నాగ శ్రీను అంగలూరు వద్ద ఉన్న హెచ్పి పెట్రోల్ బంకు వద్ద పెట్రోల్ పోయించుకుని ద్విచక్ర వాహనంపై వని కుంట వైపు వెళ్తున్నాడు. గురజాల మండలం జంగమేశ్వరపురం గ్రామానికి చెందిన శీలం ఏడు కొండలు (54) ద్విచక్ర వాహనంపై వినుకొండకు వస్తున్నారు. రెండు వాహనాలు వేగంగా ఢీకొనడం తో శీలం ఏడుకొండలు తలకు తీవ్ర గాయాలు కాగా 108లో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన నాగ శ్రీనును నరసరావుపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలిం చారు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.

డాక్యుమెంట్స్ పోయినవి

ఏలూరి నారాయణ రావు s/o అంజనేయులు, జానపాడు గ్రామమునకు చెందిన నా యొక్క Registered Document No. 6744/2011 న పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు వారిచే రిజిస్టర్ కాబడిన Original Documents ను తీసుకొని ది. 19-08-2025 నేను ఇంటినుండి పిడుగురాళ్లలోని రిజిస్టర్ ఆఫీస్ వెళ్ళి పని చూసుకొని తిరిగి నా ఇంటికి ఆటో లో వస్తు చుండగా మార్గ మధ్యలో ZPH School వద్దనుండి వచ్చుసరికి పైన తెల్పబడిన నా పత్రాలు మార్గ మధ్యలో జారిపోయినవి. కావున మీకు ఏ వ రికైనా సదరు Document No.6744/2011 పత్రాలు దొరికిన ఈ క్రింది Ph No. 9966254050 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

వినాయక మండప కమిటీలతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ నాగూర్ మీరా సాహెబ్

ప్రజాశక్తి -మేడికొండూరు

స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం రాత్రి మండలంలోని ఆయా గ్రామాల వినాయక చవితి మండప ఏర్పాటు కమిటీ లతో సమావేశం నిర్వహించారు. సిఐ నాగూర్ మీరా సాహెబ్ మాట్లాడుతూ నిబంధనలకు లోబడి విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండపానికి విద్యుత్తుశాఖ అనుమతు లు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా విగ్రహ కమిటీ ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధానంగా సౌండ్ సిస్టం పరిమితికి మించి ఇతరు లకు ఇబ్బంది కలిగించే విధంగా పెట్టకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. విగ్రహ ఊరేగింపు సమయంలో డీజే సౌండ్లకు సంబంధించి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని తెలి పారు. టపాసులు అనుభవం ఉన్న వ్యక్తులకు మాత్రమే కాల్చే అనుమతి ఇవ్వాలని అన్నారు. విగ్రహ కమిటీ సభ్యులు బొమ్మ ఏర్పాటు నుంచి నిమజ్జనం అయ్యేంతవరకు ప్రత్యేక బాధ్యత వహించాలని తెలిపారు.

ప్రజాశక్తి - మంగళగిరి

వినాయక చవితి పర్వదినాన మంగళగిరి పట్టణంలో గణేష్ ఉత్సవ నిర్వహణ మండపాల వద్ద నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రిసిటీ నిబంధనలను విధిగా పాటించాలని మంగళ గిరి పట్టణ సిఐ వీరా స్వామి సూచించారు. ఇందులో భాగంగా ఇసుక బస్తాలను, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ, మండపాలు ఏర్పాటు చేసే వారు స్థల యజమానుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. వారికి నిర్దేశించిన సమయంలో మాత్రమే గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ మండపాల వద్ద మద్యం సేవించి ఎవరైనా హడావుడి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. గణేష్ మండపాల వద్ద పేకాట ఆడటం అల్లర్లకు దిగటం స్థానికులకు అసౌకర్యాన్ని కలిగించటం ట్రాఫిక్ సమస్యను సృష్టించటం చేయరాదన్నారు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారాన్ని పోలీసులకు తెలియజేయా లన్నారు.

ప్రజాశక్తి -రెంటచింతల

వినాయక చవితి నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని మండపాల ఏర్పాటు విగ్రహాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీసి పిడిసిఎల్ ఏఈఈ నూతలపాటి సింగయ్య కోరారు. సోమవారం స్థానిక సబ్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తీగలున్న చోట పందిరి వేయొద్దని ఇనుపరాడులను పైకి ఎత్తకుండా వాల్చి తీసుకెళ్లాలి అన్నారు. నిమజ్జనాల సమ యంలో లైన్లను ఎత్తే కర్రలను వాడాలని భూమిపై వైర్లను వేయొద్దని తడిచేతులతో దేనిని తాకవద్దని అన్నారు. కార్యక్రమంలో ఏఈ మస్తాన్వలి ఎల్ఐ శ్రీనివాసచారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

వినాయక చవితి పర్వదినాన్ని శాంతియుతంగా జరుపు కోవాలని అడిషనల్ ఎస్పీ ఏవిటి రవికుమార్ కోరారు సోమ వారం మోతడక, పొన్నెకల్లు గ్రామస్తులతో గ్రామ సచివాల యాలలో ఈమేరకు సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఊరేగింపు సందర్భంగా ఎదురెదురుగా విగ్రహాలను తీసుకురావద్దని తెలిపారు. శాంతిభద్రతలకు నిఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తుళ్లూరు డిఎస్పి టి..మురళీకృష్ణ, స్థానిక సిఐ. కె.వాసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో ఇద్దరు మృతి

రైల్వే ట్రాక్పై మృతదేహాలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని జానపాడు రోడ్డు రైల్వే గేటు సమీపంలో రైల్వే ట్రాక్పై ఇద్దరు వ్యక్తు లు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతదేహాలను గమనించిన స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం వద్దకు చేరుకున్న రైల్వే పోలీసులు మృత దేహాలను పరిశీలించారు. రైల్వే ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ సేకరించిన వివ రాల ప్రకారం మృతి చెందిన వారు పట్టణా నికి చెందిన షేక్ షరీఫ్(22), గరికపూడి ఏసుదాసు(36)గా గుర్తించారు. మృతదేహా లను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభు త్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. మృతుడు ఏసు దాసు తండ్రి మాట్లాడుతూ తన కుమారుడిని కొందరు పాతకక్షల నేపథ్యంలో హత్య చేసి రైల్వేట్రాక్పై పడవేశారని ఆరోపించారు.

ద్విచక్ర వాహనం చోరీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం జానకీ అమ్మ వారి ఆలయం సమీపంలో ఓ ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు... యర్రబాలెం కు చెందిన మల్లేష్ ఈనెల 22వ తేదీ శుక్రవారం రాత్రి తన ఇంటి ఎదుట రోడ్డుపై ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి చూసే సరికి వాహనం మాయమైంది. పరిసర ప్రాంతాల్లో వెతికినా ద్విచక్ర వాహనం ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడు మల్లేష్ మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన ద్విచక్ర వాహనాన్ని ఓ యువకుడు నడిపించుకుంటూ వెళ్లడాన్ని స్థానికుడు ఒకరు గుర్తించి యువకులను ప్రశ్నించినట్లు బాధితుడు మల్లేష్ తెలిపారు. అయితే ఆ యువకులు ద్విచక్ర వాహనంలో పెట్రోల్ అయి పోయిందని, పోయించేందుకు తీసుకు వెళుతున్నట్లు నమ్మ బలికి ఆ తరువాత ద్విచక్ర వాహనంతో ఉడాయించి నట్లు బాధితుడు మల్లేష్ తెలిపారు

ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలక మండలి నాయకులు

పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల పలు సొసైటీల పాలక మండలి సభ్యుల నియామకం తర్వాత సోమవారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలో ఇప్పటం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇప్పటం సొసైటీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్గా చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల బాపయ్య, పర్సన్ సభ్యులుగా వడ్డేశ్వరం గ్రామానికి చెందిన కత్తిక శ్రీరాములు, పెనుమాకకి చెందిన ఆరుమళ్ళ సంజీవరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పద్మ శాలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ రైతు నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, వడ్డేశ్వరం గ్రామ టిడిపి అధ్యక్షులు ఈపూరి బాబు, ఇప్పటం గ్రామ టిడిపి అధ్యక్షులు జముడుగాని రత్తయ్య, గుండిమెడ గ్రామ టిడిపి అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, ఇప్పటం గ్రామ మాజీ సర్పంచ్ శంకర్రెడ్డి పిచ్చయ్య, మంగళగిరి సొసైటీ అధ్యక్షులు గాదె పిచ్చిరెడ్డి, పెనుమాక సొసైటీ అధ్యక్షులు కళ్లం శివ గోవిందరెడ్డి, తాడేపల్లి మండల సిపిఎం సీనియర్ నాయ కులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, జనసేన తాడేపల్లి మండల అధ్య క్షులు సామల నాగేశ్వరరావు, ఇప్పటం సొసైటీ అధికారులు ఇండ్ల శ్రీనివాసరావు, జిడిసిసి బ్యాంక్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,**SHAHEDA SULTANA BEGUM** (Old Name), W/o RAHIM THULLAH PATTAN, resident of D.NO. 2-21, Near Masjid, Kolanukonda, Tadepalle,Guntur Dist ,Andhra Pradesh 522502. I have changed my name as **PATTAN SHAHEDA SULTANA BEGUM** (New Name), W/o **RAHIM THULLAH PATTAN**. Hereafter my name is known as **PATTAN SHAHEDA SULTANA BEGUM** (New Name), W/o, **RAHIM THULLAH PATTAN**

IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM II ADDL. JUNIOR CIVIL JUDGE:: TENALI
O.S.NO.246/2024
Hearing Date:-18.09.2025

BETWEEN:
Plaintiff :- Bank of Baroda, Angalakuduru Main Road, Tenali Mandal, Guntur District, Rep. By Its Senior Manager
AND
Defendants :- The against 2nd defendant only is Vishal Kundalik Pawar S/o Kundalik Pawar, R/o Door No.16-26-2, Hindu, aged 34, M.N.Rao Street, Sharaf Bazaar, Marispeta, Tenali Town, Guntur District Mobile No. 9975464736 and another

సదరు పత్రిక ప్రకటన మూలముగా తెలియపరచునది సదరు పైన ఉదహరించిన ప్రతివాదికి ఎన్ని పర్యాయములు, సదరు పైన ఉదహరించిన చిరునామాలకు దావా సమనులు శ్రీ కోర్టు వారి ద్వారా పంపించి నను, మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపించినను అమలు కాకపోవుట మూలము గా శ్రీకోర్టువారు సమనులు అమలు నిమిత్తము Substituted service క్రింద ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు గాన ఈ పత్రిక ప్రకటన ఇవ్వడమైనది ఈ ప్రకటన చూసి శ్రీకోర్టువారి యెదుట ది.18.09.2025 వ తేదీన హాజరు కావలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

From: IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM II ADDL JUNIOR CIVIL JUDGE:: TENALI

To,
1) విశాల్ కుండలిక్ పవర్, S/o. కుండలిక్ పవర్, డోర్ నెం. 16-26-2, ఎం.ఎన్.రావు వీధి, షరాఫ్ బజార్, మారిస్పేట,తెనాలి, గుంటూరుజిల్లా.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్జడ్జి (జూనియర్ డివిజన్), తెనాలి కోర్టులో
O.S. 28/2025

Between :
గోళ్లపూడి సుబ్బారావు ....వాది
అండ్
తుళ్లిమిల్లి గోపి, తండ్రి : చింతయ్య, నివాసం : యాదవపాలెం, అత్తోట గ్రామం, కొల్లిపర మండలం, గుంటూరుజిల్లా ..... ప్రతివాది

పై నెంబరు దావాలో కోర్టువారు పంపుతున్న నోటీసులను ప్రతివాది అయిన మీరు బుద్ధిపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున కోర్టువారు మీకు/ ప్రతివాదికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున ది. 01-09-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

వాయిదాతేదీ : 01-09-2025

ఎ.పి. పూర్ణారెడ్డి, నిఖిల్ ఎస్.బి.
వాది తరపు అడ్వకేట్లు,
సెల్ నెం. 9010439368

NOTICE
IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: TENALI
Creditor I.P.No.37/2024

Between:
Thiyyaguru Venu Gopala Reddy .... Petitioner
And
Tadikonda Koteswara Rao & Others ....Respondents

To,
R-1: Tadikonda Koteswara Rao, S/o. Nageswara Rao.,
R-2: Tadikonda Jyothi, W/o. Koteswara Rao, Both are R/o. Sri Sai Residence Flat No. G2, near milk center, Burripalem, Tenali(Md),Guntur Dt.,

పై నెంబరు ఐ.పి.లో 1&2 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.28-08-2025నకు వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపు కొనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:28-08-2025

పరిశా రవీంద్ర బాబు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
తెనాలి, గుంటూరు జిల్లా.

దావా సమన్సు
IN THE COURT OF THE HON BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 569/ 2022

Between:
State Bank Of India,SME C,Guntur, Rep.by it s Chief Manager ....Plaintiff
And
Kakarla Vinay Kumar .. Defendant
To.
Kakarla Vinay Kumar, S/o. Binjiman, R/o. #7-6-1135, 76 Line, Vengalarao Nagar, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్సు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్సు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 23-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:23-10-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్ , గుంటూరు.

మాట్లాడుతున్న రవిబాబు

యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచండి

ప్రజాశక్తి - క్రోసూరు

రైతులకు యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచాలని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రవి బాబు అన్నారు. సోమవారం యర్రబాలెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో వరి, ప్రత్తి, మిరప పండించే రైతాంగానికి యూరియా అవసరమనీ, ప్రస్తుతం యూరియా ధర అందుబాటు లేకుండా పోయిందని అన్నారు. మార్కెట్లో 45 కిలోల యూరియా బస్తా ధర రూ.267.50లకు ప్రభుత్వం రైతులకు అందించాల్సి ఉండగా మార్కెట్లో అదనంగా రూ.130 నుంచి 150లు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియాకి ప్రత్యామ్నాయంగా నానో ఎరువుల్ని అందించాలని ఉద్దేశంతో రైతులకు సరైన అవగాహన కల్పించకుండా ఈ నిర్ణయం తీసుకుందని, నానో ఎరువులు శాస్త్రీయంగా తగిన మోతాదులో దిగుబడికి సహకరించడంలేదని కొన్ని యూనివర్సిటీలు అభిప్రాయాన్ని వెలిబుచ్చిన నేపథ్యంలో రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. యూరియా నిల్వలను గ్రామాలలోని రైతు సహకార కేంద్రాలు, వ్యవసాయ మార్కెట్లు, సొసైటీల ద్వారా అందుబాటులో ఉంచాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం క్రోసూరు మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు, మండల కమిటీ సభ్యులు రావెళ్ల వెంకటేశ్వర్లు, చిలక ఏషియా, ఏపూరి వెంకటేశ్వర్లు , అత్తోట బాలయ్య పాల్గొన్నారు.

ఇనుప వీధిలైట్ల స్తంభాలను తొలగించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

షార్ట్ సర్క్యూట్ అవుతున్న ఇనుప స్తంభం

షార్ట్ సర్క్యూట్ అవుతున్న ఇనుప వీధి దీపాల స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్వి ప్రతిష్టించాలని పుట్టవారి వీధి ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కార్యదర్శి గద్దె ఉమాశ్రీ, సిఐటియు పట్టణ కన్వీనర్ జడ రాజకుమారులు స్థానిక ప్రజల వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉమాశ్రీ మాటాడుతూ పుట్ట వారి వీధిలో పుప్పల వెంకటేశ్వర్లు, సోమిశెట్టి రత్నం ఇంటి వద్ద ఉన్న శిథిలమైన ఇనుప వీధిలైట్ల స్తంభాలు వర్షం కురిసిన ప్రతిసారి షార్ట్ సర్క్యూట్ అవుతూ నిప్పురవ్వలు పడుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకముందే వీటిని తొలగించి ఆస్థానంలో యూనిఫా విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు బెజగం రవి కుమార్, తమ్మిశెట్టి లక్ష్మి, ఎస్ శశికళ, సాంబశివరావు, పి కళ్యాణి, ఎస్ రేణుక దేవి, ఐ లక్ష్మీ దుర్గ, వై కోటేశ్వరమ్మ, టి అహల్య ఎస్ కె మస్తాన్‌వలి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా కి విద్యార్థులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి యెగా పోటీలలో పట్టణానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ స్పెయిన్ విభాగంలో 14-18 సంవత్సరాల విభాగంలో ఎల్ వెంకట కార్తీక్ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించి సిల్వర్ మెడల్ సాధించాడని తెలిపారు. యోగా కోచ్ యం.శివా నాయక్ 18-28 సంవత్సరాల విభాగంలో ప్రధమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విద్యాసంస్థల డైరక్టర్ బొల్లా గిరిబాబు, ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లాలో యూరియా కొరత లేదు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, జిల్లాకు సరిపడా యూరియా ఇప్పటికే అందుబాటులో ఉందని కలెక్టర్ పి.అరుణ్ బాబు స్పష్టం చేశారు. సోమవారం అధికారులతో, తహశీల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాకు 90వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో రైతులు వేసిన పంట, యూరియా అవసరం, తీసుకున్నది, నిల్వ ఎంత అనే విషయాలను సమగ్రంగా విశ్లేషించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఎంత, ఎలా వినియోగించాలనే విషయాలపై రైతులకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. ఎరువుల అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా పర్యవేక్షణకు మండల స్థాయిలో తహశీల్దార్, ఎస్ఐ, వ్యవసాయ అధికారులను బృందంగా నియమించామనీ, వీరు మండలాల్లో పర్యటించి, అక్రమ నిల్వలపై నిఘా ఉంచుతారని అన్నారు. ఇప్పటికే విజిలెన్సు వారు కేసులు నమోదు చేస్తున్నారని, మండల ప్రత్యేకాధికారులు మండల బృందాలను సమీక్షించాలని తెలిపారు. దుకాణాలలో అధిక నిల్వలు లేకుండా చూడాలని, ఎరువుల కొరత అనే మాట వినిపించకుండా నిఘా ఉంచాలని సూచించారు.

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన అర్జీదారులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అర్జీదారుని సంతప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు ఉండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధి లోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు కోసం పంపాలని ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులకు రక్షణ కవచం ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్

జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆస్తులకు రక్షణ కవచంలాగా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ పని చేస్తుందని ఎస్పి కంచి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలోని పంచాయితీ, మున్సిపల్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వేరే ఊర్లకు వెళ్ళే సమయాల్లో తమ ఇండ్లలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ఉపయోగం పడుతుందని అన్నారు. దొంగతనాల నియంత్రణకు రాష్ట్ర పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. పోలీసు స్టేషను పరిధిలోని ప్రజలు ఎవరైనా తాము ఇల్లు విడిచి బయట ప్రాంతాలకు వెళ్తున్నట్లుగా సంబంధిత పోలీసు స్టేషనుకు ముందస్తు సమాచారాన్ని ఇస్తే పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్ సౌకర్యాన్ని ఉచితంగా అందిస్తారన్నారు. ఇందుకుగాను వారు తమ స్మార్ట్ ఫోనులో గూగుల్ ప్లే స్టోర్ నుండి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని, ఇంటి నుండే తమ పేరు, ఫోను నంబరు, లొకేషన్ వంటి ఇతర వివరాలను, ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను ఎప్పటి నుండి ఎప్పటి వరకు పొందాలి అనుకుంటున్న విషయాలను యాప్‌లో నమోదు చేసి రిక్వెస్ట్ పంపాలన్నారు. రిక్వెస్ట్ పంపిన తరువాత వారి మొబైల్‌కు రిజిస్ట్రేషను నంబరు వస్తుందని, ఈ నంబరునే యూజర్ ఐడిగా పొందవచ్చునన్నారు. రిక్వెస్ట్ పంపాక పోలీసులు ఆ ఇంటిని సందర్శించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఇండ్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో ఈ యాప్‌ను అనుసంధానం చేయడం వలన దొంగతనాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేశిస్తే పోలీసు కంట్రోల్ రూంకు సమాచారం చేరవేస్తూ అలారం మోగుతుందన్నారు. పోలీసులు అప్రమత్తమై సంబంధిత పోలీసు స్టేషనుకు సమాచారం అందించి దొంగతనాలు జరగకుండా నియంత్రించడంతో పాటు నిందితులనూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవచ్చని తెలిపారు. పల్నాడు జిల్లా ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రికార్డు స్థాయిలో మెగా డీఎస్సీ పూర్తి : జీవీ

16,347 టీచర్ పోస్టులు భర్తీ

ప్రజాశక్తి - వినుకొండ

కుట్రలు, అడ్డంకులు దాటుకుని రికార్డు స్థాయిలో మెగా డీఎస్సీ నిర్వహణ, ఫలితాలు, మెరిట్ జాబితాల ప్రకటనతో మంత్రి లోకేష్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఈఫైల్ మీదనే తొలి సంతకం పెట్టారని గుర్తు చేశారు. పారదర్శకంగా భారీ డీఎస్సీని నిర్వహించడం, వారాల వ్యవధిలో ఫలితాలు ప్రకటించడం ఒకేసారి 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. ఇది కేవలం ఉద్యోగాల భర్తీ కాదు, వేలాది కుటుంబాల భవిష్యత్తు నిర్మాణం అని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంపై కడుపుమంటతో రగిలిపోయిన వైకాపాఅధ్యక్షుడు జగన్ డీఎస్సీకి వ్యతిరేకంగా 24కేసులు వేయించినా అధిగమించి ప్రక్రియ పూర్తి చేసిన ఘనత పూర్తిగా మంత్రి లోకేష్‌కే చెందుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక డీఎస్సీలు నిర్వహించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జగన్ రెడ్డి అయిదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకుండా పాఠశాల విద్యను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వబడులకి రంగులు మార్చడం తప్ప ఆయన చేసింది శూన్యమన్నారు.

ఉచిత బస్సుతో ఉపాధి కోల్పోయాం

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం “స్త్రీ శక్తి” వలన తమ ఉపాధి దెబ్బతింటోందని సోమవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంసీపిఐ నాయకులు అబ్రహం లింకన్, సిఐటియు నాయకులు బండ్ల మహేష్, వేముల వెంకట్రావు, ఎంసిపిఐ (యు)నాయకులు మాచవరపు నాగేశ్వరరావు మాట్లా డుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో అంతంత మాత్రంగా వున్న ఆటో డ్రైవర్ల జీవన పరిస్థితి మరింత దిగజారిందన్నారు. పథకానికి తాము వ్యతిరేకంకామని, అయితే ఆటో డ్రైవర్ల జీవన స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు. నూతన

మాట్లాడుతున్న అబ్రహం లింకన్

ఆటో కొనుగోలుకు 50శాతం సబ్సిడీ, ఆటో డ్రైవర్లకు ఫ్యామిలీ ఇన్సూరెన్సు, ప్రత్యేక సంక్షేమ బోర్డు, జీవన భృతికిగాను సంవత్సరానికి రూ. 30వేలు, సొసైటీల ద్వారా ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, నివాస స్థలాలు కేటయించి, ఇంటి నిర్మాణం పూర్తిచేసి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రంగస్వామి, కనపర్తి బ్రహ్మాచారి, కోటా పాపిదానం, అశోక్, ముత్తయ్య, డేవిడ్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

నేత్రం దానం చేసిన వారు సజీవులు : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా సోమవారం నుండి వచ్చే నెల 9 వరకు ప్రజలలో నేత్రదానం ప్రాముఖ్యత గురించి ప్రతి గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ప్రచారం చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మరణించాక 6 గంట ల్లోపు, మార్చురీలో ఉంచితే 10 గంటల్లోపు సమీపంలోని ఐ బ్యాంకుకు సమాచారం తెలిపి నేత్రదానం చేయ వచ్చునన్నారు. అనంతరం పల్నాడు జిల్లాలో మొత్తం 60 కార్నియాలు (నల్లగుడ్డు) నేత్రదానం చేయడానికి ప్రోత్సాహం చేసిన సంద్రపాటి చలపతిరావును కలెక్టర్ సత్కరించారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ ఏ భువనేశ్వరి, అధికారులు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ ప్రసూన, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, మర్లపాటి రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కలివెల జ్యోతి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ కౌన్సిల్ వైస్‌ఛైర్మన్ ఎన్నిక గురిజాల ఆర్డీఓ మురళికృష్ణ సమక్షంలో సోమవారం జరి గింది. వైస్‌ఛైర్మన్ అభ్యర్థిగా కలివల జ్యోతిని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె చేత ఆర్డీవో మురిళీకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పదవి తనకు రావడా నికి కృషి చేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్, తోటి కౌన్సిల్ సభ్యులు, టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు, టిడిపి నేతలు కొమెరా దుర్గారావు, ఎనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేల్పూరు-క్రోసూరు పరిధిలోని నాలుగు రోడ్ల సెంటర్ వద్ద అమరావతి ఆర్ అండ్ బి రోడ్డు మలుపు వద్ద రోడ్డు మీద ప్రవహిస్తున్న మురుగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం క్రోసూరు మండల నాయకులు టి.హనుమంతరావు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆ ప్రాంతంలోని 200 కుటుంబాల ప్రజలు నెల రోజులుగా రోడ్డుపై ప్రవహిస్తుండడం దుకాణాల ముందు నీరు నిలబడడంతో ముక్కు మూసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులు బస్సులు ఆటోలు ఎక్కే ప్రాంతం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మురుగు నీటితో దోమల ఉత్పత్తి పెరిగిందన్నారు. 30ఏళ్లుగా ఈ ప్రాంతం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అధికారులు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు జి శివశంకర్, ఎం రమణారెడ్డి, బి నర్సింహారెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు.

డిఇ కార్యాలయాన్ని రొంపిచర్లలో కొనసాగించండి : సిపిఎం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల, ఈపూరు, శావల్యాపురం, నకరికల్లు మండలా లకు చెందిన 100 పైగా గ్రామాలకు చెందిన రైతులకు ప్రజలకు మండల కేంద్రం రొంపిచర్ల ఉన్న విద్యుత్ డిఇ కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం రొంపిచర్ల మండల కన్వీనర్ సరికొండ వెంకటేశ్వరరాజు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం రొంపిచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.అరుణ్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ రొంపిచర్ల, ఈపూరు, శావల్యాపురం, నకరికల్లు మండలాల డిఇ కార్యాలయాన్ని చిలకలూరిపేటకు బదిలీ చేయడంతో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆయా మండల ప్రజలకు అందుబాటులో ఉండే పరిస్థితి లేదన్నారు. చిలకలూరిపేట నుంచి రొంపిచర్లలో యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యుత్ వినియోగదారులను రైతులను సిపిఎం ఆధ్వర్యంలో ఐక్యం చేసి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల బాల కోటయ్య, కామినేని రామారావు, ఏపూరి గోపాలరావు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

ఎంతో చైతన్యవంతమైన ఆంధ్రాప్యారిస్‌గా పేరొందిన తెనాలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు అందని ద్రాక్షగానే మిగులుతోంది. గతంలో ఉన్న ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు గత ప్రభుత్వపుణ్యమాని దాదాపు కనుమరుగయ్యాయి. డిగ్రీ కళాశాలల విషయానికి వస్తే అన్ని ప్రైవేటువే. దీంతో ఆర్థిక ఇబ్బందుల నడుమ పేద విద్యార్థులు సతమతమౌతున్నారు. విధిలేని పరిస్థితుల్లో విద్యార్థులు ప్రైవేటు కళాశాలలకు పరుగులు పెడుతున్నారు. తెనాలి రెవిన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్‌గా ఉన్నా విద్యారంగంలో ప్రభుత్వ పరంగా పురోగతి లేదు. దీంతో కార్పొరేట్ కళాశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వాటి కబంధ హస్తాల్లో విద్యార్థులు దోపిడికి గురౌతున్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా పరిణమిస్తోంది. ప్రభుత్వ వైఖరి కూడా కార్పొరేట్లకు ఊతమిస్తున్నట్లుగా ఉందన్న విమర్శలున్నాయి.

– ప్రజాశక్తి – తెనాలి


తెనాలి పట్టణం ఏరియల్ వ్యూ

ఆంధ్రాప్యారిస్‌లో ప్రభుత్వ కళాశాలలు ఏవి?

- గత్యంతరం లేక ప్రైవేటు కళాశాలలకు పరుగులు పెడుతున్న విద్యార్థులు
- పేద విద్యార్థులకు భారంగా ఉన్నత విద్య

తెనాలి నియోజకవర్గంలో తెనాలి అర్బన్, తెనాలి రూరల్, కొల్లిపర మండలాలున్నాయి. తెనాలి టౌన్ కాకుండా తెనాలి రూరల్ లో 18 గ్రామాలు, కొల్లిపర మండలంలో 20 గ్రామాలున్నాయి. దాదాపు 2.50లక్షల ఓటర్లున్నారు. ప్రతి నిత్యం వివిధ గ్రామాల నుంచి పట్టణానికి 40 వేల మంది వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో ఈ ప్రాంతం ఎంతో చైతన్యవంతమైంది. అయితే విద్యారంగంలో ఎన్ని సంస్కరణలు వచ్చినా పేద వర్గాల అవసరతలను తీర్చటంలేదు. కార్పొరేట్ కళాశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేకపోవటమే ఇందుకు నిదర్శనం. గతంలో పేద విద్యార్థులకు పట్టణంలో అందుబాటులో ఉన్న ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు గత ఐదేళ్ళ వైసిపి పాలనలో మూతపడ్డాయి. మండలానికి రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్న గత ప్రభుత్వం ఆ హామీని కూడా నెరవేర్చలేదు. పైగా పాఠశాలలు అప్‌గ్రేడేషన్ నినాదం అందుకుంది. నేరుగా కళాశాలను ఏర్పాటు చేయకుండా అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కళాశాల స్థాయికి అప్‌గ్రేడ్ చేసింది. పాఠశాల ఉపాధ్యాయులనే కళాశాలకు ఉపయోగించింది. ఆ కళాశాల కూడా బాలికలకే పరిమితమైంది. దీంతో ఇంటర్ విద్య కోసం పేద విద్యార్థులు ప్రైవేటు కళాశాలలను ఆశ్రయించి నిలువుదోపిడికి గురౌతున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలా లేదు

ఇక డిగ్రీ కళాశాలల విషయానికి వస్తే పట్టణంలో ఎఎస్ఎన్, ఎన్ఆర్ఐ, ఎన్ఆర్‌కెఅండ్ కెఎస్సార్ గుప్తా, ప్రియదర్శిని, అంబేద్కర్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇవన్నీ ప్రైవేటువే. విఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ డిగ్రీ కళాశాల ఎయిడెడ్‌లో కొంత కాలం నడిచినా, గత ప్రభుత్వ విదానాలతో మూతపడింది. జెఎంజె ఎయిడెడ్ డిగ్రీ కళాశాలగా ఉన్నప్పటికీ బాలికలకే పరిమితం. దీంతో విద్యార్థులు ప్రవేటు డిగ్రీ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. అక్కడి ఫీజుల మోతతో బెంబేలెత్తి పోతున్నారు. ఈ నేపథ్యంలో కో ఎడ్యుకేషన్ కలిగిన ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు ఎంతైనా అవసరం.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అవసరం

తెనాలి నియోజకవర్గంలో చినరావూరులో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఉంది. సాంకేతిక విద్యకు ఉన్న డిమాండ్‌తో లక్షణంగా సాగుతుంది. దీనికి తోడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవశ్యకత ఎంతో ఉంది. ఐటిఐ పూర్తి చేసుకున్న వారు నేరుగా పాలిటెక్నిక్ రెండో సంవత్సరంలో అడ్మిషన్ పొందే అవకాశం ఉంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ అందుబాటులో లేక ఎంతో మంది పేద విద్యార్థులు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలను ఆశ్రయిస్తున్నారు. గతంలో విద్యార్థి సంఘాలు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు డిమాండ్ చేశాయి. ఇప్పటికైనా రెవిన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్ తెనాలిలో ప్రభుత్వ కళాశాలల ఏర్పాటుకు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు అనివార్యం

రెవెన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్‌లో ప్రభుత్వ కళాశాలలు లేకపోవటం అత్యంత బాధాకరం. పేద విద్యార్థుల పాలిట శాపమే. ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలలు పట్టణంలో పుట్టగొడుగుల్లా ఉన్నాయి. లక్షణంగా నడుస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలలు కూడా ఏ మాత్రం సందేహం లేకుండా నడిచే సామర్థ్యం ఉంది. వాటి ఏర్పాటు దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చొరవ చూపలేదు. జూనియర్ కళాశాలల విషయంలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించటం మినహా కార్యాచరణ లేదు. ఇక సాంకేతిక విద్యకు సంబందించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అనివార్యం. ప్రభుత్వం చొరవ చూపితే ఏర్పాటు సాధ్యమే. పేద విద్యార్థులకు ఫీజుల మోత కూడా తగ్గుతుంది.

– వేజళ్ళ ఉమామహేశ్వర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

ప్రభుత్వం ప్రైవేటు కళాశాలలనే ప్రోత్సహిస్తుంది

దాదాపు చుట్టుపక్కల 40 గ్రామాలకు తెనాలి ప్రధాన కేంద్రం. నూరేళ్ళ చరిత్ర కలిగిన మున్సిపాలిటి, రెవిన్యూ డివిజన్ కేంద్రం కూడా. ఎందరో రాజకీయ ప్రముఖులున్న ప్రాంతం. ఇంత చరిత్ర కలిగిన తెనాలిలో ప్రభుత్వ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం కాని, నాయకులు కాని చొరవ చూపకపోవటం బాధాకరం. ఉన్నత విద్యలో ప్రైవేటు కళాశాలలు మెండుగా ఉన్నాయంటే ప్రభుత్వం ఆ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నట్టే. ఇప్పటికైనా తెనాలిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలతో పాటు పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు మేలు జరిగినట్టే.

– కె.సంతోష్, డిగ్రీ విద్యార్థి, తెనాలి

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

తెనాలిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

ప్రజాశక్తి – తెనాలి

రెవెన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్‌గా ఉన్న తెనాలి జిల్లా కేంద్రం కావడానికి అన్ని వసతులు ఉన్నాయని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దరిశి శివ కోటేశ్వరరావు అన్నారు. తెనాలిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం సబ్ కలెక్టర్ సంజన సింహకు సంఘం తరపున వినతిపత్రం సమర్పించారు. శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందిన ప్రాంతమని, వనరుల కొరత లేదని, జిల్లా కేంద్రం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పారు. జిల్లాల విస్తరణ నేపథ్యంలో తెనాలిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డివిఎల్ సోమయ్య శాస్త్రి, ఎల్.చిరంజీవి, రాజేష్, కె.సత్యనారాయణ, బి.వేణుగోపాల రావు, ఆర్ఎస్ శంకరరావు పాల్గొన్నారు.

అట్టహాసంగా పాలక వర్గాల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

నియోజకవర్గంలోని కాకుమాను మండలం కొమ్మూరు ఆగస్తేశ్వర స్వామి పాలకవర్గం, నూతనంగా ఏర్పడిన పత్తిపాడు గ్రామంలోని బాపతు చెన్నారెడ్డి సత్రం చైర్మన్ అంకాలం కోటేశ్వరరావు, దండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ మల్లంపాటి చంద్రశేఖర్, వేణుగోపాల సీతారామస్వామి దేవాలయం చైర్మన్ బంధం కృష్ణమోహన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక దండేశ్వర స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రామాంజనేయులు కమిటీల సభ్యులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన నాయకులకు నీటి సంఘాలలో కానీయండి, సొసైటీలలో కానీయండి, దేవాలయ కమిటీలలో కానీ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్నారు. చాలామందికి రాబోయే రోజుల్లో అవకాశం కల్పిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో గుంటూరు ఛానల్ కానియండి, ఐఎస్ఐ హాస్పిటల్ కానేయండి, పాత మద్రాసు రోడ్డు విస్తరణ, ప్రత్తిపాడు నుంచి వయా గొట్టిపాడు రోడ్డు పూర్తి చేయటం, కాలువలు పనులు చేయటం, చివర రైతు వరకు నీరు అందించడం లాంటి ఎన్నో ప్రయోజనకర కార్యక్రమాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరాం ప్రసాద్, జనసేన నాయకులు మెరికనపల్లి సాంబశివరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు నువ్వుల సునీల్ చౌదరి, కొల్లా వీరయ్య చౌదరి, మండవ శ్రీనివాసరావు, మల్లం రామకఅష్ణ, డక్కుమల్ల భాగ్య చేన్నబోయిన శ్రీనివాసరావు, చిన్నం శ్రీకాంత్, త్రిలోక్, మాకినేని జగన్,కార్యవర్గ సభ్యులు, డి. చైర్మన్లు, అనుబంధ కమిటీల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీ ముఖ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.


పాలక వర్గ చైర్మన్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

అపరిష్కృతంగా రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి – తెనాలి

దాదాపు 13 నెలల కాలంగా రోడ్డు నిర్మాణ పనులు అపరిష్కృతంగా జరుగుతున్నాయని సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ విమర్శించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మున్సిపల్ కమిషనర్‌కు రోడ్డు నిర్మాణం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబుప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. 500 మీటర్ల మేర నిర్మించాల్సిన సిమెంటు రోడ్డుకు 13 నెలలుగా అధికారుల చుట్టూ తిరగడమే అందుకు నిదర్శనంగా చెప్పారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతుంటే, బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగానే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని కమిషనర్ చెప్పడం, ఇలా ఒక్కరిపై ఒకరు చెప్పుకుంటూ పోతే సమస్య పరిష్కారమయ్యేది ఎప్పుడు అని ప్రశ్నించారు. అధికారులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వితినపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

పింఛన్ల పంపిణీ నుంచి అంగన్‌వాడీలను తప్పించాలి

ప్రజాశక్తి – కొల్లిపర

సామాజిక పింఛన్లు ఇచ్చే బాధ్యత నుంచి అంగన్వాడీలకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సోమవారం కొల్లిపర తహశీల్దార్ జి.సిద్ధార్థకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు విధులకు అంగన్‌వాడీలను ఇబ్బంది కలిగించే ఈ సామాజిక పెన్షన్లు పంపిణీ బాధ్యత నుంచి తప్పించాలని వారువిజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, ఎం.సీతమ్మ, ఎస్.శ్రీలక్ష్మి లక్ష్మీదేవి ఎం.జ్యోతి, టి.లావణ్య, ఎం.వసంత కుమారి పాల్గొన్నారు.

న్యాయమూర్తులను సన్మానిస్తున్న ఆలయన ఉప కమిషనర్

మల్లేశ్వరస్వామి సేవలో న్యాయమూర్తులు

ప్రజాశక్తి – పెదకాకాని

పెదకాకానిలోని మల్లేశ్వర స్వామివారిని సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి.ఎల్.ఎన్ చక్రవర్తి దంపతులు, గుంటూరు జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ చక్రవర్తి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ మేళ తాళములతో సాదర స్వాగతము పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దంపతులు ముందుగా రాహు, కేతు పూజలు చేయించుకొని అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి అభిషేక సేవలో, శ్రీ భ్రమరాంబ అమ్మవారికి అష్టోత్తరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, శ్రీ స్వామి వారి చిత్రపటం ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ అందజేశారు.

ఈ-పాస్ రిజిష్టర్లను పరిశీలిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని ఎరువుల దుకాణాలపై అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల లెవెల్ జాయింట్ టీంతో కలిసి వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర్, తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, మిట్ట మీదపల్లిలో పలు దుకాణాల్లో స్టాక్, ఈ-పాస్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణ యజమానులు తమ లైసెన్స్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే షాపులను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. వారి వెంట ఎస్ఐ ఉన్నారు.

చూపరులను ఆకట్టుకున్న చిత్రం

'చర్మకారులు' చిత్రానికి ప్రత్యేక ప్రశంసలు

ప్రజాశక్తి - వినుకొండ

డాక్టర్ వజ్రగిరి జెస్టిస్ చిత్రించిన 'చర్మకారులు' చిత్రానికి ప్రత్యేక ప్రశంసలు అందాయి. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ విజయవాడ వారు రాష్ట్రస్థాయిలో 'శ్రమైక జీవనం' అనే అంశంపై సోమవారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య భవన్‌లో నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో వినుకొండకు చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ వజ్రగిరి జస్టిస్ వేసి చిత్రం చూపరులను విశేషంగా ఆలోచింప జేసింది. రోడ్డు ప్రక్కన చెప్పులు కుట్టే పెద్దాయన, అతని కొడుకు వారసత్వంగా వచ్చిన వృత్తిలో అభివృద్ధి లేదని తన కొడుకును చదివిస్తాడు.. తెగిపోయిన తన బూట్‌ను రిపేర్ చేస్తున్న తండ్రిని తదేకంగా చూస్తూ, తాను చదువు కొని ఉన్నత స్థాయికి ఎదిగి వారికి అండగా నిలబడాలనే ఆలోచిస్తున్న అబ్బాయి చిత్ర ఎందరినో ఆకట్టుకుంది, ఆలోచింప జేసింది. నిర్వాహకులు సునీల్ అనుమకొండ, శేషబ్రహ్మం, గుండు నారాయణ జస్టిస్‌ను సత్కరించారు.

ప్రకాశమణి దాది 18వ వర్ధంతి

ప్రజాశక్తి - వినుకొండ

రాజయోగిని ప్రకాశమణిదాది 18వ వర్ధంతి సందర్భంగా బ్రహ్మకుమారి సమాజం వారు సోమవారం వినుకొండలో రాధా డిగ్రీ కాలేజీ వారి సౌజన్యంతో మానవ సేవా సమితి అధ్యక్షుడు పివి సురేష్ బాబు సహకారంతో రాధా డిగ్రీ కాలేజీ ఆవరణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు దాది వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 50మంది విద్యార్థులు, 50మంది మానవ సేవా సమితి సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్ రాధా డిగ్రీ కాలేజీ డైరెక్టర్ కాకమోను రాధాకష్ణ హరీష్గారు మహేష్, శ్రీ గుంటీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ చిలంకూరి కోటేశ్వరరావు, బ్రహ్మకుమారి సమాజం నిర్వహకులు బికే రాధిక, బికే రమాదుర్గ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో ఘనంగా ప్రమాణ స్వీకారం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం జెండా అంటే నమ్మకానికి, రక్షణకు ప్రతిరూపమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న మార్కెట్ యార్డు నందు ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిగా హాజరైన పుల్లారావు మాట్లాడారు. ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన షేక్‌కరిముల్లా, వైస్‌ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావుకు, ఇతర సభ్యులకు ప్రత్తిపాటి, మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ కృష్ణ దేవరాయలు, కొమ్మాలపాటి, అరవింద బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. చిలకలూరిపేట ఏ.ఎంసీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా నియమితు లైన షేక్ కరిముల్లా నివాసమైన గుర్రాల చావిడి ప్రాంతం నుంచి ర్యాలీ చౌత్రా సెంటర్, ఎన్ఆర్‌టీ కూడలి మీదుగా మార్కెట్ యార్డ్ వరకు సాగింది. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ టీడీపీతో, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాడాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చేందుకు చంద్రబాబు 75ఏళ్ల వయసులో తీవ్రంగా కష్టపడుతున్నారనే నిజాన్ని టీడీపీ శ్రేణులు గుర్తించాలన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్త్రీశక్తి పథకం తమ కాళ్లపై నిలబడి బతికే ఎంతో మంది మహిళలకు ఉపయోగ పడుతోం దన్నారు. మార్కెట్‌యార్డ్ నూతన పాలకవర్గం రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బీజేపీ పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, నాయకులు శివనాగేశ్వరరావు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టిడిపి, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొసైటీల ద్వారా రైతులకు మేలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

రైతులకు కోఅపరేటివ్ సొసైటీల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలోని మాదల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మాదల పిఎసియస్ సొసైటీ చైర్‌పర్సన్‌గా చిమటా పోలురాజు, సభ్యులుగా కొల్లా కోటేశ్వరరావు, బొప్పుడి లక్ష్మణ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో కోఆపరేటివ్ సొసైటీల పాత్ర కీలకమన్నారు. కొత్తగా నియ మితులైన సొసైటీ పాలకవర్గ ప్రతినిధులు సమగ్రాభివద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం మాదల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి స్వయంగా వడ్డించి నాణ్యత గురించి విద్యార్థులను అడిగి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ

తెలుసుకున్నారు. అనంతరం మొక్కలు నాటారు. జీడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ నియోజక వర్గ నాయకులు దరువూరి నాగేశ్వరరావు,గోగినేని కోటేశ్వర రావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వర రావు, మండల నాయకులు రావిపాటి మధుబాబు, రావిపాటి నానయ్య, కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, నాము శివ, రేషన్ డీలర్లు పఠాన్‌రఫీ, కందులమనోజ్, షేక్ మాబు సుభాని, జెట్టి నాగమల్లేశ్వరరావు, నాము శ్రీకాంత్, రావిపాటి బసవయ్య, యల్లమంద పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు డిమాండ్

మాట్లాడుతున్న రామకృష్ణారావు

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు కొన్ని సంవత్సరాలుగా పలు సమస్యలతో సతమతమవుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం సానుభూతితో స్పందించాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాదె రామ కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షనర్లకు, ఉద్యోగులకు పిఆర్సి పేరుతో జరిగిన నష్టం ఎప్పటికీ పూడ్చలేనిదిగా మారిందని, ఇప్పటికీ పిఆర్‌సి కమిషన్‌ను నియమించలేక పోయారని అన్నారు. ఇప్పటి వరకు ప్రకటించాల్సిన మూడు డిఆర్‌లను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్‌కార్డులు, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు సంబంధించి అనేక సమస్యలను సభలో వివరించారు. అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షులు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతనంగా ఉద్యోగ విరమణ చేసిన సభ్యులు సంఘంలో చేరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, ట్రెజరర్ గాలిబ్, సహాయ కార్యదర్శి గౌస్, సభ్యులు సుబ్బారావు, కిరీట్ రెడ్డి, భాస్కర్ బాబు, శివ పార్వతి, నాగార్జున రాజు, కోటేశ్వరరావు, సీనియర్ సభ్యులు అంజయ్య, హరినాథ్, పాపిరెడ్డి, నరసయ్య, వెంకటేశ్వర్లు, చౌడయ్య, ఈశ్వరయ్య, మాబు, నారాయణ, జాన్ అహ్మద్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రెండు నెలలపాటు జరుగుతున్న హెచ్ఐవీ, ఎయిడ్స్ ఐఈసీ ప్రచారంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ మార్గదర్శకత్వంలో, రీడ్స్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ సభ్యులు మాచర్ల ఎస్‌కెబీఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ,ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిసోర్స్ పర్సన్, కాలేజ్ ప్రిన్సిపాల్ బాలయ్య విద్యార్థులకు రిస్క్ ఫాక్టర్స్, నివారణ చర్యలు, ప్రభుత్వ ఆరోగ్య సేవలైన ఐసి టీసీ, ఏఆర్‌టి సెంటర్లు, ఎస్‌టీఐ క్లినిక్స్ గురించి వివరించారు. రీడ్స్ ఎన్‌జీవో అవుట్‌రిచ్ వర్కర్ మౌలాబీ, పీర్ ఎడ్యుకేటర్స్ మస్తాన్‌బి, ఆశాఆధ్వర్యంలో విద్యార్థులు హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై ర్యాలీ నిర్వహించి, సమాజంలో చైతన్యం కలిగించారు. అనంతరం సెయింట్ ఫ్రాన్సెస్ స్కూల్‌లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బి.కాంత్రి చంద్రకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు విస్తృతంగా సేవలు

రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్

ప్రజాశక్తి - మాచర్ల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద వర్గాలకు మరింత సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు మాచర్ల రోటరీ క్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక వైభవ్ రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో నూతన సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. నూతన సభ్యులకు రోటరీ క్లబ్ ఆశయాలు, చేపట్టేబోయే సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. సీనియర్ సభ్యులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎ. కోటేశ్వరరావు, కోశాధికారి వై. వెంకట్రామయ్య, కర్నాటి శ్రీనివాసరావు, నూతన సభ్యులైన మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, కె.శ్రీనివాస రాజు, ఎ.వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఉదయ్‌లను కర్నాటి వాసు సభకు పరిచయం చేశారు.

పసుపు రైతులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొల్లిపర

పసుపు సాగు చేస్తున్న రైతులకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వంఎకరానికి రూ.9600 ఆర్థిక సాయం అందిస్తోందనీ, ఈ అవకాశాన్ని పసుపు సాగు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెనాలి హార్టికల్చర్ అధికారి తోటకూర శ్రీ నిత్య సోమ వారం తెలిపారు. సేలం మైదుకూరు బిఎస్సార్ రకం విత్తనాలతో పసుపు సాగు చేస్తున్న రైతులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. పసుపు సాగు రైతులు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్బుక్ సాగు చేస్తున్న భూమి 1బి పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని రైతు సేవ కేంద్రంలో కానీ వ్యవసాయ శాఖ కార్యాలయం కానీ మండలంలోని హార్టికల్చర్ సిబ్బంది వద్ద నమోదు చేసు కోవాలని తెలిపారు. పసుపు సాగు చేస్తున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్జీ ఇస్తున్న గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్దు నాగమల్లేశ్వరి

పేద కళాకారులను ఆదుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

హరికథలు చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్న హరికథ భాగవతారిణి సిద్దు నాగమల్లేశ్వరి తను ఉండటానికి ఇల్లు లేదని హరికథలకు ఆదరణ లేక జీవన భృతి కష్టంగా ఉందని తన గోడును గుమ్మడి కళా పీఠం వారికి తెలిపారు. కళాపీఠం వ్యవస్థాపకులు గుమ్మడి వెంకటేశ్వర్లు స్పందించి స్థానిక తహశీల్దార్‌ను కలసి అర్జీని అందజేశారు. తహశీల్దార్‌తో గుమ్మడి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా కళాకారులను ఆదుకోవాలని కోరారు. తహశీల్దార్ సురేష్ స్పందిస్తూ ఇల్లు కోసం సచివాలయం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తన ఇబ్బందులను గ్రహించి వెంటనే స్పందించినందుకు గుమ్మడికి హరికథ భాగవతారిని కృతజ్ఞతలు తెలిపారు.

పోటీలకు క్రీడా మైదానాన్ని సిద్ధం చేస్తున్న అధ్యాపకులు

26 నుంచి ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు

మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈనెల 26వ తేదీ నుండి మండలంలోని ఎముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో వివిధ అంశాలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు.ఈనెల 29 క్రీడాదినోత్సవ వేడుకలలో పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్‌తో పాటు మెడల్స్‌ను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు అందజేస్తారన్నారు. ధనలక్ష్మి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.నరసింహారావు, వ్యాయామ అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్, సిహెచ్ అరవింద్,ఎ సాయి ప్రసాద్ పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఈపూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సెప్టెంబరు 7న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగే మూడో మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మేడికొండ దేవ సహాయం పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక ఆదివారం సాయంత్రం ఈపూరులో నిర్వహించారని తెలిపారు. అధ్యక్షులుగా గుడిపూడి ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా నన్నం సాంబయ్య, కార్యదర్శిగా బత్తుల చిన్న అంజి, ట్రెజరర్‌గా చిలకల కోటేష్ తో పాటు పదిమంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగినట్లు మేడికొండ దేవ సహాయం తెలిపారు.

దీక్షల్లో పాల్గొన్న మహిళలు

265వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మి కులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 265 రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, షేక్ సుభాని, సిహెచ్ పిచ్చయ్య ప్రారంభించారు. దీక్షలలో షేక్ ఇమాంబీ, వై.రమాదేవి, ఈ శరమ్మా, ఎం.శివకుమారి, టి.దుర్గాభవాని కూర్చున్నారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికులకు నష్టపరిహారం అందేవరకు సిఐటియు వారికి అండగా ఉండి పోరాడు తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై.సాంబశివ రావు, తుపాకులనాగేశ్వరరావు, ఎం.గురవయ్య, బి.అంకయ్య, బి.సూర్యప్రకాష్, ఇస్మాయిల్, పి.హనుమంత రావు, దేవా, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికల పరిశీలన

ప్రజాశక్తి - దుగ్గిరాల

నియోజకవర్గం లోని శ్మశాన వాటికల అభివృద్ధిలో భాగంగా మంత్రి నారా లోకేష్ టీం సోమవారం దుగ్గిరాలలోని శ్మశాన వాటికను పరిశీలించి సర్వే చేశారు. మంత్రి లోకేష్ సొంత నిధులతో వాటికలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు వెంకటరావు గద్దె శ్రీనివాస్ మిక్కిలినేని గాంధీ పర్వతనేని హర్ష బాలు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలిస్తున్న లోకేష్ టీం

మండలానికి 3200 బస్తాల డిఎపి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని నాలుగు కో-ఆపరేటివ్ సొసైటీలకు సోమవారం 3200 బస్తాలు డి ఎ పి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు తెలిపారు. దుగ్గిరాలలోని రెండు సొసైటీలకు ఒక్కొక్క సొసైటీకి 800 చొప్పున 1600 బస్తాలు చిలువూరు సొసైటీకి 800 పెద్దపాలెం సొసైటీకి 800 బస్తాలు వచ్చినట్లు తెలిపారు.

తడి, పొడి చెత్తను వేరు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి :తడి-పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు వేరుగా చేసి చెత్త ఆటోలలో వేయాలని నగర కమిషనర్ అలీం బాషా తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ అధికారులతో కలిసి నగరంలోని క్లాప్ ఆటోల ద్వారా వచ్చే చెత్త డోర్ టు డోర్ సేకరణను పరిశీలించారు. పలు వార్డులలో తడి-పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు వేరుగా అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారి రామారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

మండలానికి 3200 బస్తాల డిఎపి

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని నాలుగు కో-ఆపరేటివ్ సొసైటీలకు సోమవారం 3200 బస్తాలు డి ఎ పి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. దుగ్గిరాలలోని రెండు సొసైటీలకు ఒక్కొక్క సొసైటీకి 800 చొప్పున 1600 బస్తాలు చిలువూరు సొసైటీకి 800 పెద్దపాలెం సొసైటీ క 800 బస్తాలు వచ్చినట్లు తెలిపారు. రైతుల అవసరాల మేరకు అన్ని రకాల ఎరువులు సరఫరా చేస్తామని తెలిపారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, మంచినీటి చెరువుల చుట్టు ఫెన్సింగ్ వేయాలని సిపిఎం ఫిరంగిపురం మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం సిపిఎం మండల నాయకులు ఎం.హెచ్చిమన్ అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ ఫిరంగిపురం గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, నీరు మురికిగా వస్తున్నాయని, చెరువులు శుభ్రంగా లేకపోవడంలో ఆ నీటిని ప్రజలు వాడటం వల్ల దద్దుర్లు, దురదలు, చర్మవ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఫిరంగిపురం గ్రామంలో ఉన్న మూడు చెరువుల్లో ఉన్నటువంటి కలుషిత నీటిని శుభ్రపరిచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చేస్తామని చెప్పి ఆచరణలో అందుబాటులోకి తేలేదని విమర్శించారు. యూరియా లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేసిన రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

అలాగే మిగిలి ఉన్న పొగాకును కూడా ఎటువంటి నియమ నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఉపాధి కార్మికులకు చేసిన పనికి డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 28వ తేదీన విద్యుత్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ,అమర వీరులను స్మరించుకుంటూ ప్రతిజ్ఞ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్.కె.మస్తాన్‌వలి, నాయకులు గుంటుపల్లి వెంకటేశ్వరరావు, అంకమ్మరావు మార్పుల వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గండాలయపేటకు చెందిన గుంటి వీరాస్వామికి, మార్కండేయకాలనీకి చెందిన మోరు సత్యవతికి, ఇస్లాంపేటకు చెందిన ఖాజా మొయినుద్దీన్ కుమారుడు షేక్ గౌసియాకు, టిడ్కో గృహసముదాయానికి చెందిన వెంగళ మల్లేశ్వరికి, వెజిటేబుల్ మార్కెట్ కు చెందిన తిరువీధుల పద్మవతికి, టిప్పర్లబజార్ కు చెందిన మొహమ్మద్ ఆసిఫ్ అహ్మద్ కు, కొత్తపేట కు చెందిన బూదాటి మల్లీశ్వరికి, గాడిపర్తి క్రాంతికి, టిప్పర్ల బజార్‌కు చెందిన షేక్ షరీఫున్‌కు, కూరగాయల మార్కెట్ ప్రాంతానికి చెందిన మంద్రు నిర్మలకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, అబ్దుల్ మజీద్,షేక్ ఖదీర్ బాషా (బుజ్జి), రంగిశెట్టి నరేంద్ర (బాబీ), గోవాడ దుర్గారావు, తాడిగిరి సుధీర్, షేక్ ఫిరోజ్, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, వంగర హనుమాన్, వంగర సదాశివారావు, షేక్ అమీర్, సాయినాథామ్ శ్రీనివాసరావు, వందేటి మణికంఠ, కట్టదుర్గా రావు, తెలు వెంకటేశ్వరరావు, అన్వర్ బాషా, షేక్ కరీముల్లా, ఇండ్ల రజని, నక్క రాజశేఖర్, పందిరి వెంకన్న పాల్గొన్నారు.

బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బి.పి.మండల్ : కేసన

ప్రజాశక్తి - మంగళగిరి

అనాదిగా సామాజిక అన్యాయానికి గురైన వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీల జీవితాలలో వెలుగులు నింపిన బడుగుల ఆరాధ్య దైవం బి.పి. మండల్ అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. సోమవారం బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి సందర్భంగా మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ మండల్, బీహార్ లోని మధేపురాకు చెందిన ఓ భూస్వామ్య యాదవ కుటుంబ బిహారీలాల్ మండల్-సీతావతి మండల్ దంపతులకు జన్మించారు. వారు ధనస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ,తన జీవితకాలమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, సీనియర్ బీసీ నాయకులు కేసన కోటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు,ఎ.శ్రీనివాస్, జంజనం వరప్రసాద్, దానా గౌడ్, యువజన నాయకులు సిరాజ్, శివ, గోపి, నాగబాబు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

మండల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు : రామచంద్రయాదవ్

మాట్లాడుతునన రామచంద్రయాదవ్

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించడానికి సహకరించిన మంత్రి నారా లోకేష్, నిర్వాహకులు, గ్రామస్తులకు ఈ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్పందించిన హిందూ సంఘాలు, బిసి సంఘాల ప్రతినిధులకు బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మంగళగిరిలోని బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తక్కెళ్లపాడులో శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసుకున్న హిందూ సంఘాలు, యాదవ సంఘాలు పెద్ద ఎత్తున వ్యతిరేకించాయన్నారు. తాను కూడా తక్కెళ్లపాడుకు వెళ్లి విగ్రహం ఏర్పాటు చేయవద్దని నిర్వాహకులకు చెప్పి వస్తే... విగ్రహం పెట్టబోమని ప్రకటించి మళ్లీ రాత్రికి రాత్రే విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీంతో తాను విశాఖపట్నం నుంచి ఛలో తక్కెళ్లపాడుకు పిలుపునిచ్చానన్నారు. దీంతో వివాదాన్ని గుర్తించిన నారా లోకేష్ జోక్యంతో నిర్వాహకులు బేషజాలకు పోకుండా శ్రీకృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించి, ఎన్టీఆర్ రూపంలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. వారందరికీ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. వివాదాస్పద ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించిన తనపై కొందరు బెదిరింపులకు దిగుతున్నారని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరేడు ఉద్యమానికి బిసివై పార్టీ అండగా ఉంటుందని, రైతుల నుంచి ఒక్క సెంటు భూమి తీసుకున్నా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రామచంద్రయాదవ్ హెచ్చరించారు.

విగ్రహాన్ని ఆవిష్కరించిన అభిజిత్ గోఖలే

కాటూరి శిల్పశాలలో భారీ కళాఖండం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

కాటూరి శిల్పశాలలో రూపొందించిన మరో అద్భుతమైన ఐరన్ స్క్రాప్ కళాఖండాన్ని సంస్కార భారతి అఖిలభారత సంఘటన కార్యదర్శి అభిజిత్ గోఖలే స్వయంగా వీక్షించడం ఆనందదాయకమని కళారత్న కాటూరి వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం కంచర్లపాలెం గ్రామం కాటూరి శిల్పశాలలో రూపొందించిన మూడు టన్నుల ఐరన్ స్క్రాప్ బుల్ విగ్రహాన్ని అభిజిత్ గోఖలే ఆవిష్కరించారు. అనంతరం కాటూరి శిల్పశాలలో కొలువుతీరిన విగ్రహాలను సంస్కార భారతి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.ఎన్.కృష్ణ, కార్యదర్శి రామ్ కుమార్, సభ్యులు అల్లు రాంబాబు, మురళీధర్ లతో కలిసి వీక్షించారు. కాటూరి శిల్పశాలలో రూపొందుతున్న ప్రతిమలు దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించడం అభినందనీయమని అభిజిత్ గోఖలే అన్నారు. కార్యక్రమంలో ఆర్టిస్ట్ కాటూరి రవిచంద్ర, శిల్పశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదినారాయణను సత్కరిస్తున్న గౌరీ శంకర నాట్యమండలి బృందం

పౌరాణిక నటులు ఆదినారాయణకు సత్కారం

ప్రజాశక్తి - తెనాలి

ప్రముఖ పౌరాణిక రంగస్థల నటులు, నంది పురస్కార గ్రహీత ఆర్యుల ఆదినారాయణను గుంటూరుకు చెందిన గౌరీ శంకర నాట్యమండలి ఘనంగా సత్కరించింది. గౌరీ శంకర నాట్యమండలి వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు చుట్ట గుంట సెంటర్లోని రాముల వారి మందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆదినారాయణ కు 'కళా జ్యోత్స్న' బిరుదును ప్రదానం చేసి, రజిత కిరీటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సనిశెట్టి సాంబశివరావు, ఉప్పలపాటి సైదులు, నాయుడు గోపి, నాట్యమండలి బృందం నలకా శ్రీనివాసరావు, చెన్నుపాటి కృష్ణారావు, సిరిగిరి సాంబశివరావు, చందు సూర్య, ఎం .శ్రీనివాసరావు, టి.నాగేశ్వరరావు, అశోక్, సాంబశివరావు, వరప్రసాద్ పాల్గొన్నారు.

మైమ్‌పై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ పాఠ్యాంశాలలో భాగంగా సోమవారం మైమ్ అన్న ప్రక్రియపై విద్యార్థులకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ మైమ్ మధు, నటులు, దర్శకులు అధ్యాపకులు మూకాభినయం యొక్క ప్రాముఖ్యత మెలకువలు బోధించారు. ఒకరోజు శిక్షణలో విద్యార్థులకు వారి నటన నృత్య అభినయాలలో మెరుగులు దిద్దుకు నేందుకు దోహదపడేటట్లు బోధించారు. విశ్వవిద్యాలయ థియేటర్ ఆచార్య ఎల్.వి.నాగ భూషణరావు, నృత్య అధ్యాపకులు డాక్టర్ ఎం.కాశయ్య మూకాభినయ ఆవశ్యకతను తెలియజేశారు. జి.లహరి ఈ శిక్షణ శిబిరాన్ని పర్యవేక్షించారు.

ప్రజా సమస్యలపై ఆరు అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరు అర్జీలు స్వీకరించినట్లు తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. పట్టణ సర్వే సమస్యలపై-2, రూరల్ సర్వే సమస్యలపై-2, తల్లితండ్రులను చూడట్లేదని-1, పోలీసు శాఖాపరంగా-1 వినతులు స్వీకరించామన్నారు. సంబంధిత అధికారులచే నిర్దారిత సమయంలో సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి : కలెక్టర్

తూటికాడను పరిశీలిస్తున్న నాయకులు

పంట కాల్వల్లో తూటికాడ తీయించాలి

ప్రజాశక్తి - గుంటూరు

లాం ఆనకట్ట నుండి పంటకాల్వలో జమ్ము, తూటి కాడ, రెల్లు పేరుకుపోయి, నీరు పారకపోవటం వల్ల జన్నలగడ్డ గ్రామంలో సుమారు 500 ఎకరాలు వరికి నీరు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ అన్నారు. సోమవారం రైతు సంఘం నాయకులు గుంటూరు రూరల్ మండలం, జన్నలగడ్డలోని పంట కాల్వలను పరిశీలించారు. రైతులు ఇప్పటికే రూ.15వేలు ఖర్చు చేశారన్నారు. నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మూడున్నర కిలోమీటర్ల పొడవున పూడికతీత తీయకపోవడం దారుణమని చెప్పారు. కనీసం అధికారులు పరిశీలన కూడా చేయలేదన్నారు. అధికారులు స్పందించాలని, పంటలను రక్షించాలని, లేదంటే ఆందోళన చేస్తామన్నారు. కాల్వలు పరిశీలించిన వారిలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మడి రామారావు, నీటి సంఘం అధ్యక్షులు ఇమడాబత్తుని వీర శేఖర్, మాజీ అధ్యక్షులు వంగా సాంబిరెడ్డి, రైతు నాయకులు జొన్నల కోటిరెడ్డి, కొల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన బిజినెస్ ప్రమోషన్ వర్క్‌షాప్

ప్రజాశక్తి - గుంటూరు

మాట్లాడుతున్న హరితబాయ్

స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాలలో గత రెండ్రోజుల పాటు నిర్వహించిన బిజినెస్ ప్రమోషన్ వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. వర్క్‌షాప్‌లో అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయురాలు కర్పూరపు హరితబాయ్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం నేడు ఇంతగా అభివృద్ధి చెందటంలో బిజినెస్ ముఖ్యపాత్ర పోషిస్తుందని చెప్పారు. బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయంశక్తితో అభివృద్ధి చెందాలన్నారు. ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు మార్కెటింగ్ రంగం బాగా అభివృద్ధి చెందుతున్నదని, కావున చిన్నపాటి వ్యాపారం వైపు ఆలోచన చేయాలన్నారు. వర్క్‌షాప్‌లో కళాశాల ఎన్ఎస్ ఎస్ అధికారులు ఎ.శ్రీధర్, వై.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మెగా అభిమానికి చిరు సహాయం

ప్రజాశక్తి - గుంటూరు

ఆర్థిక సాయం అందచేస్తున్న మేకల రవీంద్రబాబు

మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమాని చెరుకుపల్లి మండలానికి చెందిన ఉల్లంగుంట శ్రీనివాసరావు మాతృమూర్తి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని ఆర్టీసీ కాలనీ సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్, అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ ఇది కేవలం మానవత్వమేనని, అతని సమస్యకి పరిష్కారం కాదన్నారు. ధైర్యంగా ఉండాలని శ్రీనివాసరావుకి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మేకల సాయి శ్రీకర్, లక్ష్మీభారతి, శ్రీదేవి, హెచ్ఎం మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - గుంటూరు

ప్రజల వద్దనుండి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత సమయం లోపు పరిష్కరించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు నిర్వహించిన గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్ర మంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుంటూరు

గ్రీవెన్స్‌లో ప్రజలు అందించే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు ప్రజల నుండి 256 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వికలాంగులకు పాత పర్సంటేజీ కొనసాగించాలి..

ప్రభుత్వం బోగస్ పెన్షన్లు తొలగించే కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగుల వైకల్యం పర్సంటేజీలో మార్పులు చేయటం సరికాదని పలు దివ్యాంగుల సంఘాల నాయకులు వాపోయారు. అర్హుల పర్సంటేజి తగ్గించొద్దని కోరుతూ సోమవారం గుంటూరు కల్చరల్, స్పోర్ట్స్ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది డిజేబుల్, ఎంఆర్‌పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి, వైసిపి దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో వేర్వేరుగా అర్జీలు అందచేశారు. పుట్టుకతో పోలియో ఉన్న వారికి వైకల్యంలో ఎలాంటి మార్పులూ ఉండవని, కానీ పర్సంటేజీలు మాత్రం ఎలా మారతాయని అన్నారు. ఆయా సంఘాల నాయకులు విహెచ్‌పిఎస్ నాయకులు జి.కిరణ్, కల్చరల్ స్పోర్ట్స్, క్రికెట్ అసోసియేషన్ ఫర్ డిజేబుల్ నాయకులు బి.దుర్గారావు, వైసిపి దివ్యాంగుల విభాగం నాయకులు బి.అగస్టీన్ తదితరులున్నారు.

ఇమాం, మౌజన్ల గౌరవ వేతనాలు సకాలంలో ఇవ్వాలి

నిర్వహణ భారం భరించలేని మసీదుల ఇమాం, మౌజన్ల గౌరవ వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా ప్రతి నెలా విడుదల చేయాలని మస్జిద్ ముతవల్లీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ ఆదం సాహెబ్ కోరారు. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ప్రస్తుతం 11 నెలల నుండి గౌరవ వేతనాలు రావట్లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఐదారు నెలలకు ఒకసారి ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఇంకా ఆలస్యం అవుతుందన్నారు. ప్రతి నెలా సక్రమంగా విడుదల చేయాలని, కనీసం మూడు నెలలకు ఒకసారి అయినా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కార్మిక చట్టాలు రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.డి.సలీమ్ కోరారు. జులై 9న సమ్మె డిమాండ్లపై కొనసాగింపుగా గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌లకు నిర్దిష్టమైన పని పద్ధతులు నిర్ణయించాలని, కంపెనీ యాజమాన్యాల దాడుల నుండి మెడికల్ రిప్స్‌ను రక్షించాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఫణీంద్ర, జిల్లా సెక్రెటరీ ఎస్.మల్లిఖార్జునరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వెంకటరత్నం, సహకార్యదర్శులు జి.అనిల్‌కుమార్, కె.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలి

రజకులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. తొలుత కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రజకులపై దాడులను అరికట్టేందుకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, ఆదరణ 3 పథకం ద్వారా వఅత్తిదారులకు ఆధునిక వృత్తి పరికరాలు అందచేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1000 కోట్ల నిధులను రజక అభివృద్ధి-సంక్షేమ కార్పోరేషన్ ద్వారా రజకుల అభివఅద్ధికి ఖర్చు చేయాలని కోరారు. వృత్తిదారులకు ఇంటి స్థలం, సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మణరావు, గుంటూరు అపార్ట్మెంట్ వాచ్మెన్ మేస్త్రీదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి వెంపాటి చిన్న కొండయ్య సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి..

దేవాదాయ భూములు సాగుతున్న చేస్తున్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింప చేయాలని, కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలపై కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ అందజేశారు. సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కొండవీటి వాగు, గుంటూరు ఛానల్‌కు అనేక చోట్ల గండ్లు పడి పంటపొలాలు మునిగిపోయాయని, సకాలంలో కాల్వల మరమ్మతులు చేయించలేదని, నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించి పరిహారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో నల్లబర్లీ పొగాకు కొనగోలు కేంద్రాలు పెంచి రైతుల వద్ద వున్న పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని, రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో వుంచాలని కోరారు.

బాధితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి : సిపిఎం

మాట్లాడుతున్న గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడిలో ఎన్12 రోడ్డు నిర్మాణ కారణంగా ఇళ్ళు కోల్పోయే వారికి మెరుగైన ప్యాకేజి ఇవ్వాలని గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శి వై.నేతాజీ కోరారు. ఎన్ - 12 రోడ్డు నిర్మాణం వల్ల 68 ఇళ్ళు తొలగించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్ - 12 రోడ్డు కారణంగా ఇళ్ళ తొలగింపునకు గురయ్యే 68 కుటుంబాల వారికి ప్రత్యామ్నాయంగా కరకట్ట సమీపంలో కొత్తగా స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదించిన ప్రాంతాన్ని నేతాజీ, రవి బాధితులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ కొత్తగా ఇచ్చే స్థలాలు ఊరికి దూరంగా ఉండటం, ప్రయాణ సౌకర్యాలు లేకపోవడం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆలస్యమవుతుందనే ఆందోళనలో ఇళ్లు కోల్పోయే నిర్వాసితులున్నారని చెప్పారు. ఇళ్ళు తొలగించే సమీపంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు కోరుతున్నారని చెప్పారు. ఇళ్లకు ఇస్తామంటున్న పరిహారం సంతృప్తిగా లేదని బాధితులు తమ దృష్టికి తెచ్చారన్నారు. ఇళ్ళు ఖాళీ చేయించేందుకు సిఆర్‌డిఎ అధికారులు ఒత్తిడి చేయకుండా బాధితులు కోరుకున్న చోట ఇళ్ల స్థలాలు, ఆమోదయోగ్యమైన ప్యాకేజి ఇవ్వాలని నేతాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జీతాలు పెంచాలని పారిశుధ్య కార్మికుల ప్రదర్శన

ప్రజాశక్తి - తుళ్లూరు

జీతాలు పెంచాలని కోరుతూ రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు ఆదివారం రాత్రి తుళ్లూరులో ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి ఎం.రవి, ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారుల జీతాలు, కరువు భత్యం పలుమార్లు పెరిగాయని, నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకి పెరుగుతున్నాయని, పారిశుధ్య కార్మికుల జీతాలు మాత్రం గత 5 ఏళ్ల నుండి ఒక్క రూపాయి కూడా పెరగకపోవడం శోచనీయమని వారన్నారు. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇస్తున్న చాలీచాలని అరకొర జీతాలతో పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు గడ వటమే కష్టంగా మారిందని, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని రవి, భాగ్యరాజు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పారిశుధ్య కార్మికులందరికీ 36 జీవో ప్రకారం రూ21 వేలు ఇస్తున్నారని, రాజధానిలో మాత్రం రూ12వేల తో సరిపెడుతున్నారని, కార్మికుల జీతాలు పెంచాలని కోరుతూ అనేక సార్లు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అర్జీలు అందజేసి నప్పటికీ జీతాలు పెంపు పట్ల ఎటువంటి

ప్రదర్శనలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు

స్పందన లేదని అన్నారు. కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం దిశా నిర్దేశం చేసేందుకు విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జరగనున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తొలుత తుళ్లూరు సిఐటియు కార్యాలయం వద్ద రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షురాలు సిహెచ్ సుశీల అధ్యక్షతన కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ సుశీల, కుంభా గోపిరాజు, లేళ్ల సుఖవేణి, నల్లగొండ వీర్లంకమ్మ, మేకల మేరీ, అంకాల రాజు, మరియ దాసు, సునీత సిఐటియు నాయకులు పేరం బాబురావు, పా బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

పల్నాడు కలెక్టర్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి...

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ నవిత, ఎస్.ఎఫ్.ఐ నాయకులు అమూల్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 16 నెలలు గడుస్తున్నా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయి రూ 6,400 కోట్లను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. అక్షరాస్యత పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ లకు చెందిన 2 వేల మందికి పైగా విద్యార్థులు సంక్షేమ హాస్టల్స్ లో విద్యనభ్యసిస్తున్నా రన్నారు. హాస్టల్స్ నిర్వహణ చాలా దౌర్భాగ్యంగా ఉందని వర్షాల వలన శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్ల నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, బెడ్ షీట్లు, దోమ తెరలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుకూలంగా ప్రతి విద్యార్థికి నెలకు రూ 3 వేలు మెస్ బిల్లులు పెంచాలని, జీఓ నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ అందించాల న్నారు. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్ అందజేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పిడి పోస్టులు భర్తీ చేయాలి కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రోహిత్, రామకృష్ణ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.